జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

సోమవారం | 16 | మార్చి | 2026 • పేజీలు : 6


# శిక్షణ ను సద్వినియోగం చేసుకొని జనగణన పకడ్బందీగా చేపట్టాలి



### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జనగణన–2027 ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జనగణన సమాచారం వివిధ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్విభజన, ఓటరు నమోదు ప్రక్రియ లో ఎంతో కీలకమని అన్నారు. జనగణన ఎన్యుమరేషన్ బ్లాక్ ఎంపిక

మిగతా 2 లో...



# ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి

- లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి
- ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు

మిగతా 2 లో...





# అడవుల సంరక్షణ - బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై కఠిన నిబంధనలు

### అటవీ శాఖ హెచ్చరిక

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రస్తుత వేసవి కాలంలో అడవుల సంరక్షణ అత్యంత కీలకమైన అంశంగా మారింది. మన అడవులను అగ్ని ప్రమాదాల నుండి కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని అటవీ శాఖ అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.అడవుల్లోకి,బహిరంగ ప్రదేశాల్లోకి వెళ్లే వారు అజాగ్రత్తగా పడేసే బీడీ, సిగరెట్ ముక్కల వల్ల ప్రతి ఏటా వేల ఎకరాల అటవీ సంపద, అరుదైన వృక్షాలు,వన్యప్రాణులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. చట్ట ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధించినప్పటికీ,అది క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదు.సింగిల్ సిగరెట్ల విక్రయాలపై ఆంక్షలు విడిగా అమ్మే బీడీలు, చుట్టలు,సిగరెట్ల వల్ల ధూమపానం చేసే వ్యక్తుల సంఖ్య తగ్గడమే కాకుండా, అడవుల్లోకి అగ్గిపెట్టెలు తీసుకువెళ్లే అవకాశం తగ్గుతుంది.కావున,విక్రయదారులు సింగిల్ సిగరెట్ల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలి.

**కఠిన చర్యలు:** అటవీ ప్రాంతాల్లోకి వెళ్లే పర్యాటకులు, యాత్రికులు అగ్గిపెట్టెలు, లైటర్లు, ధూమపాన సామాగ్రిని తీసుకెళ్లడం

మిగతా 2 లో...

# గ్యాస్ గోదాము తనిఖీ, హోటళ్లలో గృహ వినియోగ సిలిండర్ల అక్రమ వినియోగంపై చర్యలు

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి



2 లో...

# భగ్గుమంటున్న వంటనూనె ధరలు

- ఆకాశాన్ని తాకుతున్న సన్‌ఫ్లవర్ ఆయిల్!

2 లో..



గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితి, సరఫరా గొలుసులో అంతరాయాల కారణంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ పరిణామాలు, ముడి చమురు ధరల పెరుగుదల స్థానిక మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.

• ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## శిక్షణ ను సద్వినియోగం చేసుకొని జనగణన పకడ్బందీగా చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి...)

ప్రక్రియ చేయాలన్నారు. జనగణన లో తొలిసారిగా డిజిటల్ ఆధారంగా గణన ప్రక్రియ, పౌరులు వెబ్ ఆధారంగా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా ప్రక్రియ ను 11 మే, 2026 నుండి 9 జూన్, 2026 వరకు, రెండవ దశలో జనగణన ఫిబ్రవరి, 2027 నెలలో జరుగునని కలెక్టర్ అన్నారు. శిక్షణ లో ఛార్జ్ అధికారులైన తహశీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు హాజరుకాగా, డైరెక్టరేట్ జనగణన విభాగం సంయుక్త సంచాలకులు శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ రవికుమార్ శిక్షణ ను ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గణనాధికారి ఏ. శ్రీనివాస్ ఏ. శ్రీనివాస్ సమన్వయం చేస్తూ, జనగణన యొక్క ప్రాముఖ్యత, ఇందులో వివిధ అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోదాము తనిఖీ, హోటళ్లలో గృహ వినియోగ సిలిండర్ల అక్రమ వినియోగంపై చర్యలు

- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి,




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం కొనిజెర్ల వద్ద గల చాణక్య గ్యాస్ ఏజెన్సీ గోదామును తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి డీలర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వినియోగదారులకు రీఫిల్ సిలిండర్లు సీనియారిటీ క్రమంలో మాత్రమే అందజేయాలని, ఎట్టి పరిస్థితులలోనూ నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేయరాదని హెచ్చరించారు. అదే సమయంలో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, సిబ్బంది, ఎన్టీఆర్ సర్కిల్ పరిధిలోని హోటళ్లు మరియు రెస్టారెంట్లపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. దాడుల్లో వ్యాపార అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అధికారులు మొత్తం 21 దేశీయ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపార అవసరాలకు దేశీయ సిలిండర్లను ఉపయోగించిన నేరానికి 6 హోటల్ యజమానులపై చట్టప్రకారం కేసులు (6ఎ ) నమోదు చేయడమైంది. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు మరింత కఠినమైన తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## అడవుల సంరక్షణ - బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై కఠిన నిబంధనలు

(మొదటి పేజీ తరువాయి...)

కఠినంగా నిషేధించడమైనది. చెక్ పోస్టుల వద్ద కఠిన తనిఖీలు చేపట్టనున్నాము. ఉల్లంఘించిన వ్యక్తులపై భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవు.

**ప్రజలకు విజ్ఞప్తి:** అడవుల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అటవీ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలి. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తుంటే వెంటనే వారించాలి. అడవులను కాపాడదాం – భావి తరాలకు ప్రాణవాయువును అందిద్దాం. అడవుల సంరక్షణే మన జీవనాధారం. ఈ పోరాటంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని అటవీ శాఖ కోరుతోంది.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీనేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో



సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న వంటనూనె ధరలు

### - ఆకాశాన్ని తాకుతున్న సన్‌ఫ్లవర్ ఆయిల్!



**గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితి, సరఫరా గొలుసులో అంతరాయాల కారణంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ పరిణామాలు, ముడి చమురు ధరల పెరుగుదల స్థానిక మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.**

- ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

నిత్యవసరంగా వాడుకుంటున్న వంటనూనె, సన్‌ఫ్లవర్ ఆయిల్ పెరుగుదల: గతంలో లీటరుకు రూ. 110 నుండి రూ. 115 వరకు ఉన్న రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర ప్రస్తుతం రూ. 120 దాటి కొన్ని చోట్ల మరింత ఎక్కువగా పలుకుతోంది.

**››› పామాయిల్ మరియు ఇతర నూనెలు:**

సన్‌ఫ్లవర్ ఆయిల్‌తో పాటు పామాయిల్ ధరలు కూడా లీటరుపై రూ. 5 నుండి రూ. 10 వరకు పెరిగాయి.

**››› సామాన్యుడిపై భారం:**

నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో మధ్యతరగతి, పేద ప్రజల బడ్జెట్ తలకిందులవుతోంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామాన్యుడికి, నూనె ధరల వాత మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతోంది. వ్యాపార వర్గాల సమాచారం ప్రకారం, భారతదేశం తన వంటనూనె అవసరాల కోసం అధికంగా దిగుమతులపై ఆధారపడుతోంది. అంతర్జాతీయంగా రవాణా ఛార్జీలు పెరగడం, దిగుమతి సుంకాలలో మార్పులు ,యుద్ధ వాతావరణం వల్ల సరఫరా తగ్గడం ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

**››› వినియోగదారుల ఆవేదన:**




ప్రతి వస్తువు ధర పెరుగుతూనే ఉంది. వంటనూనె ధర ఇలా పెరిగితే నెలకు అయ్యే ఖర్చు భారీగా పెరుగుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ధరలను నియంత్రించాలి" అని స్థానిక వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రత నా బాధ్యత

- చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ
- మెరుగైన సేవలు అందించండి ప్రజల మన్ననలు పొందండి
- వైస్ చైర్మన్ కట్ల సంతోష్





**ఖమ్మం వైరా: మార్చి 15 ప్రజాజ్యోతి** పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రత తమ బాధ్యత అని వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. పల్లె వెలుగు ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన పారిశుద్ధ కార్మికుల వైద్య పరీక్షల సదస్సులో ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీని నిరంతరం పరిశుభ్రంగా ఉంచటంలో సఫాయి కార్మికుల పాత్ర అమోహమన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వీధులు శుభ్రపరచడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన మురికి వ్యర్థాలను తొలగిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పని పూర్తికాగానే శానిటైజర్ ద్వారా, సోప్ ద్వారా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి తెలిపారు. సిబ్బందికిచ్చే కోటులను కంపల్సరిగా ధరించాలని, దోమల నుండి తమని తాము రక్షించుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యంలో నిమగ్నమై ఆరోగ్యాలను అశ్రద్ధ చేయవద్దు అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ శుభ్రంగా ఉంచడంలో ఉత్సాహంగా పనిచేస్తారని తెలిపారు. ముఖ్యంగా కార్మికులు పోషక ఆహారాన్ని తీసుకోవాలని నిత్యం దృఢంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గతంలా కాకుండా కార్మికులకు జీతాలు సకాలంలో అందించే బాధ్యత తనదని అన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న జీతాలకు చెక్కును ఇచ్చామని తెలిపారు. అనంతరం కార్మికులకు సానిటేషన్ కిట్లను అందించిన తర్వాత, డాక్టర్ చంద్రకళ స్వయంగా కౌన్సిలర్లను, కార్మికులను శతస్కోప్ ద్వారా నాడిని పరిశీలించారు. ఆరోగ్య సూత్రాలను వివరించారు. కావలసిన వారికి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఖమ్మం జిల్లా డాక్టర్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్లు మాదిరేని సునీత వుండ్రు రాజ్యలక్ష్మి మూడు శ్రీకాంత్ తిరపతి శివకుమారి నిమ్మ తోట శ్రావణి నల్లమోతు శ్రీదేవి ముళ్లపాటి విజయలక్ష్మి గోరంట్ల శ్రీదేవి బత్తుల సుమతి చింత నిప్పు శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ గురులింగం ప్రభుత్వ డాక్టర్ బత్తినేని శ్రీహర్ష నాయకులు వేముల రత్నాకర్ తిరుపతి శ్రీను మున్సిపల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మహాసభ ఎన్నికల్లో అమరవాది లక్ష్మీనారాయణకే మద్దతు

- వైరా ఆర్యవైశ్య సంఘం



**ఖమ్మం వైరా: మార్చి 15 ప్రజాజ్యోతి** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా అమరవాది లక్ష్మీనారాయణకే వైరా ఆర్యవైశ్య సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ లకిడికపూల్ వాసవి గార్డెన్స్ నందు ఈనెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలకు సంబంధించి అమరవాది లక్ష్మీనారాయణ పోటీ చేయనున్న నేపథ్యంలో వైరా మండల ఆర్యవైశ్య మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తమ అమూల్యమైన ఓటు అమరావది లక్ష్మీనారాయణకి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలంటూ వైరా ఆర్యవైశ్య మహాసభ శనివారం వైరా వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన సభలో తీర్మానించారు. లక్ష్మీనారాయణ గెలుపు కోసం కృషిచేస్తామంటూ పేర్కొన్నారు. వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షుడు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు, కొమిరిశెట్టి శ్రీధర్, గజ్జల కృష్ణమూర్తి, దొడ్డ సుధాకర్, వనమా మల్లికార్జునరావు, కొల్లా రాంబాబు పాల్గొన్నారు.

## లైన్,కమల్ మిత్ర ఫార్మసీ ఆధ్వర్యంలో బీపీ,షుగర్ పరీక్షలు



**సత్తుపల్లి మార్చి15(ప్రజా జ్యోతి )**పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ ఇటీవల ప్రారంభించిన కమల్ మిత్ర ఫార్మసీ, ప్రజలకు ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో, ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 200 మందికి బిపి,షుగర్,బ్లడ్ గ్రూపు పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ మిత్ర ఫార్మసీ యాజమాన్యం మాట్లాడుతూ పట్టణంలోని ఎక్కడికైనా ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని, ఉత్తమైన క్వాలిటీ మందులు మా ప్రత్యేకత అని, రీజనబుల్ రేట్లతో,ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మా వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బాధ్యులు గోగడ రవి,21 వార్డు కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ రహమత్ పాషా,వహీద్, వలి,దివాకర్,నరేంద్ర,చందు, ఫార్మసీ సిబ్బంది ఉన్నారు.

## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన సర్పంచ్ నంద్రు అశ్విని

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ నంద్రు అశ్విని అధ్యక్షతన మల్టీపర్పస్ వర్కర్లకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసి మన పంచాయతీని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దటంలో పారిశుద్ధ్య కార్మికుల సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున సహకరించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని తక్షణ అవసరాలైన పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లను ఎప్పటికప్పుడు సజావుగా ఉండేటట్టు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇంకా అవసరమైతే మన ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారి ద్వారా మన గ్రామ పంచాయితీకి ఎక్కువ నిధులు తీసుకొని రావడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ శభాష్, పంచాయతీ కార్యదర్శిఏలేశ్వర రావు,వార్డు సభ్యులు బాలరాజు, గౌస్య బేగం, దేవరకొండ ప్రభాకర్, షేక్ హుస్సేన్,శీలవేణి, గోపాల రావు, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ పార్టీ సీనియర్ నాయకులు నంద్రు జనార్ధన్, దేశపోగు రోశయ్య, దేశపోగు కిషోర్, షేక్ అన్వర్,దేవరకొండ సుధాకర్,నంద్రు రాజా,పంచాయతీ సిబ్బంది దూదిగం శ్రీనివాసరావు, చిన్న, చిన్నమ్మాయి, మల్లేశ్వరి, ఈశ్వరమ్మ, పోతయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మధిర స్వేరో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మాన్యవర్ కాన్సీరామ్ 92వ జయంతి వేడుకలు

- స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ స్వేరో



**చింతకాని మార్చి 15:(ప్రజా జ్యోతి)**చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ స్వేరో అధ్యక్షతన మరియు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్సీరాం 92వ జయంతి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్సీరాం చిత్రపటానికి గ్రామ సర్పంచ్ చేపలమడుగు వీరబాబు మరియు ఉప సర్పంచ్ గోగుల నాగమణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వారో కమిటీ వారు మాట్లాడుతూ మాన్యవర్ కాన్సీరాం మార్చి 15/1934న పంజాబ్ రాష్ట్రంలో జన్మించారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ పై తిరుగుతూ వ్యాప్తి చేశారన్నారు. అలాగే పూలే, సాహూ, మహరాజ్, నారాయణ గురు, పెరియార్ మహనీయుల ఆలోచన విధానాన్ని తెలియజేస్తూ బహుజనులకు రాజ్యాధికారం రావాలని ఏప్రిల్ 14/1984న బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు చేసి బెహన్ కుమారి మాయవతిని భారతదేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 1994 లో ముఖ్యమంత్రిని చేసి బహుజనులకు రాజ్యాధికారం ఇచ్చిన మహోన్నతమైన వ్యక్తి కాన్సీరాం అని కొనియాడారు. 1991లో భారతదేశంలో బీసీలకు మండల కమీషన్ పై పోరాటం చేసి బీసీలకు రిజర్వేషన్లు అందించిన మహా దర్శనీయకుడు కాన్సీరాం అన్నారని గ్రామ సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల స్వేరో కమిటీ సభ్యులు మాగి ముఖేష్ స్వేరో, చింతకాని మండల స్వేరో కమిటీ సభ్యులు, కోప్పూరి నవీన్ స్వేరో, మాతంగి రాజేష్ స్వేరో, కొలికపోగు రాజేష్ స్వేరో, తిర్లాపురం 6వ వార్డ్ మెంబర్ ఐతం విజయ, చేపలమడుగు దీపిక, అంజమ్మ, ధనమ్మ, నవీన్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, భార్గవ్ ముదిరాజ్, లక్ష్మీ నారాయణ ముదిరాజ్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణం మరమ్మతులకు 50 ,వేలు వితరణ

- సర్పంచ్, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, క్రీడా మైదానం, మరమ్మత్తులకు తన సొంత ఖర్చులు 50,000 వేలు, వెచ్చించి, మైదానమును బాగు చేయిస్తున్న వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామంలో ఉన్న స్కూలు, పిల్లలు క్రీడలు పరంగా ఆసక్తి కలిగి ఉండి, ఆడుకోవడానికి ఇబ్బందిగా ఉన్న క్రీడా మైదానం బాగు చేయటం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో, ఎర్రుపాలెం మండలం క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి మామునూరు మాజీ సర్పంచ్ మారబత్తుల మోహన్ రావు , గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నామ జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మాజీ ఎంపీ గౌరవనీయులు నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఎరుపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కవిత చేతుల మీదగా కేకు కట్ చేయడం జరిగింది మండల కేంద్రం లో ఉన్న వృద్ధఆశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు హుస్సేన్ మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేగి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లు సంక్రాంతి కృష్ణారావు కుడుముల మల్లికార్జున్ రెడ్డి బొర్రా నరసింహారావు గద్దల శ్రీనివాసరావు నల్లపు అశోక్ రావూరి వెంకటేశ్వరరావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మధిర లో బీ.ఆర్.యస్ పార్టీ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహంచారు. ముందుగా పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షులు తెలిపారు. అనంతరం పార్టీ పట్టణ, రూరల్ కమిటీ నాయకులు మధిర మెయిన్ రోడ్ నందు ఉన్న వినాయకుడి గుడిలో నామ నాగేశ్వరరావు పేరున ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపించారు. కార్యక్రమాల్లో మధిర పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు, నాయకులు కొటారు రాఘవరావు, ధీరావత్ మాధవి, బొగ్గుల వీరారెడ్డి, ముత్తవరపు ప్యారి, ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి, పెద్దపూడి సుధాకర్ ( చంటి ), కోటిరెడ్డి, కుర్ర రంజిత్, కుమార్, లంకెమల్ల నాగేశ్వరావు, దోర్నాల శ్రీనివాసరావు, దోర్నాల కొండలరావు, చెరుకూరు కృష్ణారావు, ఆర్ఎంపి మల్లికార్జునరావు, దిల్, ఎరువ నాగరాజు, మల్లెల లింగయ్య, శీలం శివ, గొల్లపోలు కిరణ్, కర్నాటి శశి, కర్నాటి నాగేశ్వరరావు, తిరుపతి సతీష్, పులి గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-కన్వీనర్ గా శ్రీనివాస్



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రజాజ్యోతి:**ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-కన్వీనర్ గా నేలకొండపల్లి కి చెందిన పసుమర్తి శ్రీనివాస్ ని నియమించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు...జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వెలుగుమట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా, మండల,గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. తన పై నమ్మకంతో జిల్లా కో-కన్వీనర్ గా నియమించినందుకు కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్ల దారిన మొక్కుల దేవుని చెంతకు!

- శ్రీనివాసగిరిపై భక్తి పారవశ్యం భక్తులతో కలిసి నడిచిన మంత్రి పొంగులేటి
- అధికార ఆడంబరాలు పక్కన పెట్టి సామాన్యుడిలా కాలినడకన గిరిశిఖరానికి
- భార్య మాధురితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ
- వైభవంగా శ్రీనివాసుని కల్యాణం.. గోవింద నామస్మరణతో మార్మోగిన పాల్వంచ
- శ్రీనివాసగిరిని ప్రకృతి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం మంత్రి హామీ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తిరుకళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది.కొండపై వేద పండితుల మంత్రాలు,మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సామాన్య భక్తుడిలా ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక. .సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ,తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు. లోక కల్యాణం కోసం సిరి కల్యాణం ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు.స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు.పండితులు కి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప ఎకో టూరిజం (ప్రకృతి పర్యాటక) కేంద్రంగా తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. రాష్ట్రప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డు లో చోటు సాధించిన వెంకటలక్ష్మి



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రజాజ్యోతి:**ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సామాజిక కార్యకర్త గండికోట వెంకటలక్ష్మి తెలుగు బుక్ రికార్డులో చోటు దక్కించుకుంది. సనాతన ధర్మ ప్రచారం, ఆధ్యాత్మిక బోధన మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేశారు. శ్రీ బాలా పరివారం ఆధ్వర్యంలో సౌందర్యలహరి లలితా హస్రనామం విష్ణు సహస్రనామం, లక్ష్మి సహస్రనామం, తిరుప్పావై వంటి గ్రంధాల బోధన ను ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా విస్తృతంగా నిర్వహించారు. దేవాలయంలో నిత్యపారాయణ కార్యక్రమాలు నిర్వహించటం అలాగే మహిళా సాధికారత మరియు పేద విద్యార్థుల విద్య కు ప్రోత్సాహం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు వారి విశిష్ట ఆధ్యాత్మిక సేవలను పురస్కరించుకుని తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ఆధ్యాత్మిక విభాగంలో అధికారికంగా నమోదు చేసినట్లు తెలిపారు. గుర్తింపు పత్రం, షీల్డ్ ను తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి మధుసూధన్రాజు అందించారు. ఈ సందర్భంగా ఆమె ను మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు.

## పంచాయతీల అభివృద్ధి లో సిబ్బంది కీలకపాత్ర ప్రజాపాలన

- ప్రగతి ప్రణాళికలో సిబ్బందికి ఘన సన్మానం



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రజా జ్యోతి:**పంచాయతీల అభివృద్ధి లో సిబ్బంది పాత్ర కీలకమని రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. శానిటేషన్ కిట్స్ ను అందించారు.ఆయన మాట్లాడారు... పంచాయతీలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారంటే సిబ్బంది యెక్క కృషి అన్నారు. తెల్లవారు జామునుంచి...రాత్రి వరకు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. సిబ్బంది ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా ఉండేందుకు సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి " చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. నరేష్, ఉప సర్పంచ్ రాసాల నవీన్, వార్డు సభ్యులు చలవాది రామారావు, దండా నరసింహారావు, యలమద్ది లెనిన్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం

- రైతు భరోసా చెల్లించాలని సంతకాల సేకరణ

**నేలకొండపల్లి, మార్చి 15 ప్రజాజ్యోతి:**రాష్ట్రంలో రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే రైతు భరోసా అందించాలని కోరారు. రైతాంగం సమస్యల ను పరిష్కరించే వరకు పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన లు చేపడతామని పేర్కొన్నారు. అందులో భాగంగానే రైతుల సంతకాల సేకరణ ఉద్యమం ను చేపట్టినట్లు, తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా . పంటల పధకం ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తంగేళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, సురేష్, కందరభోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వ్యవసాయ పనిముట్లు, సాగు యంత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

- ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలి.... మంత్రి తుమ్మల
- వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ సొమ్ము రైతుల ఖాతాలో జమ చేసేలా కార్యాచరణ
- వెలుగుమట్ల భూదాన్ భూములలో అర్హులైన పేదలకు సంపూర్ణ న్యాయం







**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**

ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆదివారం రఘునాథపాలెం రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ సాగు యంత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పాలన పరిధిలో పట్టు సాధించాలని, వ్యవసాయం, పారిశుద్ధ్యం, కరెంట్ వంటి అన్ని రంగాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి దృష్టిసారించాలని సూచించారు.ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం జరుగుతుందని, రాబోయే నెలాఖరు నాటికి కొణిజర్ల మండలంలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా వరి కూడా సాగు చేసుకోవచ్చని మంత్రి అన్నారు.రాబోయే బడ్జెట్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతు తనకు నచ్చిన పనిముట్టు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేస్తే సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలం లోని చెరువులను నింపుతామని, భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. కృష్ణ, గోదావరి జలాలు మండలానికి వస్తున్నందున రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఏర్పాటు, స్వామి నారాయణ పాఠశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటులో తాను కీలక పాత్ర పోషించానని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నా, వైద్య కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇతర ప్రభుత్వ పనులలో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా నిరుపేదలు ఇండ్లు కోల్పోతే వెంటనే ప్రత్యామ్నాయ ఇంటి స్థలం అందించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మంత్రి అన్నారు. 2019 నుంచి ఖమ్మంలో భూ ఆక్రమణలు పెరిగిపోయాయని అన్నారు. వెలుగుమట్ల లో పేదల ముసుగులో ఉన్న మాఫియా పేదలను ముందు పెట్టి అధికారులను రానివ్వకుండా దౌర్జన్యాలు చేశారని తెలిపారు. వెలుగుమట్ల ఘటనలో విచారణ చేయించి అర్హులైన పేదలకు అక్కడే స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, మరి కొంతమంది పేదలకు వారి ఊర్లలో స్థలం ఉంటే అక్కడ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. వెలుగుమట్ల వద్ద విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పన పనులు కూడా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.రాష్ట్రం లోనే ఆదర్శవంతమైన కాలనీగా వెలుగుమట్ల కాలనీని తీర్చిదిద్దుతామని, రాబోయే డిసెంబర్ 9న సీఎం రేవంత్ చేతుల మీదుగా కాలనీ ప్రారంభిస్తామని అన్నారు. ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి భూదాన్ భూములు ఆక్రమణ చేశారని వాటిని స్వాధీనం చేసుకోవాలని కోర్టు, సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ కూల్చివేతలు చేపట్టామని అన్నారు. పేదలకు ఎక్కడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో కొంత మంది భూములు కోల్పోవాల్సి వస్తుందని, రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేస్తే మనకు ఉన్న భూముల విలువ కొన్ని రెట్లు పెరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి రైతు వెన్నెముక అని చెబుతున్నప్పటికీ పిల్లలు ఎవరు భవిష్యత్తులో రైతులు కావాలని ఆకాంక్షించడం లేదని, వ్యవసాయాన్ని లాభసాటి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. యాంత్రీకరణ చేయడం ద్వారా ఆధునిక సాగు పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయని అన్నారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద మంచి సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సామూహికంగా అందరూ రైతులకు ఉపయోగపడే భారీ యంత్రాలను కస్టం సెంటర్ ద్వారా అందుబాటులో పెట్టాలని అన్నారు.అంతకుముందు మంత్రి ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాగు యంత్రాలు, ట్రాక్టర్ లు, స్ట్రా బాలేర్, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్, వ్యవసాయ డ్రోన్లు, రోటోవేటర్లు, బ్రష్ కట్టర్ లు సబ్సిడీతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు హన్మంత రావు, మత్కేపల్లి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, కొనిజర్ల తహసీల్దార్ అరుణ, స్థానిక సర్పంచ్ గాజుల కృష్ణరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన హితమే కాన్షీరామ్ అభిమతం



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రజా జ్యోతి:** బీసీ, ఎస్సీ, ఎస్టీల ఆరాధ్య దైవం కాన్షీరామ్ అని బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆధ్వర్యంలో కాన్షీరామ్ 92వ జయంతి ఘనంగా నిర్వహించారు.తొలుత అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...15 శాతం ఉన్న అగ్రకులాలే దేశంలోని భూమి, సంపద, రాజకీయ అధికారాలు అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఈ దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ అడుగుజాడల్లో కాన్సిరాం ముందుకు సాగారని కొనియాడారు. బహుజనలకు ఓటు విలువ తెలిసేలా చేసి అభివృద్ధికి బాటలు వేసిన కాన్షిరం చిరస్మరనీయుడనీ అన్నారు. అంబేద్కర్ కు నిజమైన వారసుడు కాన్షీరాం అని తెలిపారు. ఓటు ద్వారా సమాజంలో మార్పు అధికారం సాధించవచ్చు అని నిరూపించారని కొనియాడారు. ఆయన బాటలో నడిస్తేనే బహుజనుల బతుకులు మారుతాయని, ఆ దిశగా ప్రయాణించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా నాయకులు పగిడి కత్తుల ఈదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి బాలేబోయిన వేంకటేశ్వర్లు,సిపియం నాయకులు పెద్దపాక మల్లేశ్వరరావు, జానపద కళాకారుడు పెద్దపాక విజయ్ కుమార్, పెద్దపాక సైదులు, కుక్కల వెంకన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే దేనినైనా సాధించగలం

- లక్ష్మీనారాయణ యాదవ్, బుర్ర రాధాకృష్ణ యాదవ్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** యాదవ సమాజం ఐకమత్యంతో ఉన్నప్పుడే ఏ సమస్య అయినా పరిష్కరించుకోగలుగుతామని పెద్ద గొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ యాదవ్, సారగొల్ల బుర్ర రాధాకృష్ణ యాదవ్ అన్నారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న వెంకటగిరి 9, 12 డివిజన్లో పొదిలి సతీష్ యాదవ్, చిన్నబోయిన వెంకటనారాయణ చప్పిడి గోవిందరావు గ్రామ పెద్దలు యాదవ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం యాదవ సంఘం నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. పెద్ద గొల్లగా చిన్నబోయిన లక్ష్మీనారాయణ యాదవ్ ను, సారెగొల్లగా బుర్ర రాధాకృష్ణ యాదవ్ ను గ్రామ పెద్దలు, వెంకటగిరి యూత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం చిన్నబోయిన లక్ష్మీనారాయణ యాదవ్, రాధాకృష్ణ యాదవ్ లు మాట్లాడుతూ, ఐకమత్యమే మహా బలం అన్నారు. సంఘంలో యాదవులంతా ఐకమత్యంతో ఉంటే ప్రభుత్వ నుండి సంక్షేమ పథకాలను పొందవచ్చు అన్నారు. ఏ సమస్యనైనా పరిష్కరించుకోగలుగుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పంచాయితీ కార్యదర్శి మృతి



**కారేపల్లి, మార్చి 15 ప్రజా జ్యోతి :** విద్యుద్ఘాతంతో గ్రామ పంచాయితీ కార్యదర్శి మృతి చెందిన ఘటన సింగరేణి మండలం మంగళ తండా లో ఆదివారం చోటుచేసుకుంది. కామేపల్లి మండలం గోవింద్రాలకు చెందిన లాకావత్ సురేష్(32) ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నాడు. సురేష్ అత్తగారి ఇల్లు సింగరేణి మండలం మంగళి తండాలో ఉంటూ తిమ్మారావుపేట లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం ఇంటిలో ఇన్వెటర్ మరమ్మతుల నిర్వహిస్తుండగా ఇంటిలో ఉన్న విద్యుత్ ఇన్వర్టర్ వేరే గదిలోనికి తరలించే క్రమంలో విద్యుద్ఘాతానికి గురై పడిపోయాడు. అతనిని ఇల్లందు ఆసుపత్రి కి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందాడు అని డాక్టర్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ రాఘవులు మృతి

- భౌతికకాయాన్ని వైద్య కళాశాలకు అప్పగింత

**కారేపల్లి, మార్చి 15 ప్రజాజ్యోతి :** ప్రముఖ ప్రజా వైద్యులు కారేపల్లికి చెందిన డాక్టర్ సామినేని రాఘవులు(85) ఆదివారం కన్నుమూశారు. ఇటీవల అనారోగ్యం గురైన డాక్టర్ రాఘవులు ఖమ్మం లోనే ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆదివారం పరిస్థితి విషమించి ఆయన మృతి చెందారు. కామేపల్లి మండలం ఊట్కూరు లో జన్మించిన డాక్టర్ రాఘవులు ఎంబిబిఎస్ చదివారు. ఆదర్శభావాలున్న ఆయన ఏజెన్సీలో పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సింగరేణి మండల కేంద్ర



మైన కారేపల్లి లో ఆయన తండ్రి సామినేని పిచ్చయ్య మెమోరియల్ పేరుతో ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి కారేపల్లి, కామేపల్లి మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ సామినేని రాఘవులు హస్తవాసీ మంచిదని, అనవసరమైన మందులు రోగులకు సిఫార్సు చేయరని నమ్మకం ఉండటంతో జిల్లాలో ని వివిధ ప్రాంతాల నుండి వైద్యం కోసం కారేపల్లి కి వస్తుంటారు. డాక్టర్ రాఘవులు కు భార్య సీతామహాలక్ష్మి , ముగ్గురు కుమార్తె లు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కోరిక మేరకు భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు వైద్య కళాశాలకు అప్పగించారు. ఆదర్శవాది అయిన డాక్టర్ సామినేని రాఘవులు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సాయం అందిస్తున్నారు. పేద విద్యార్థులను ప్రోత్సాహించానికి ఇంటర్, పదోతరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం అందించిన దాతృత్వాన్ని చాటే వారు. డాక్టర్ రాఘవులు మృతి తీరని లోటు. ఆయన మృతదేహానికి వివిధ పార్టీ ల నేతలు సందర్శించి పలువురు సంతాపం తెలిపారు.

# రంజాన్ సందర్భంగా తోపుడు బండి సేవా కార్యక్రమం

- తోపుడు బండి సేవ సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా వితరణ



**కల్లూరు మార్చి 15 ప్రజా జ్యోతి** పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, స్వర్గీయ సాదిక్ అలీ జ్ఞాపకార్థం పురస్కరించుకొని వారి స్వగృహం కల్లూరు 250 కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కుటుంబాలకు అవసరమైన నిత్యావసర వస్తువులను ఉష సాదిక్ స్వయంగా అందజేశారు. పండుగ వేళ ఈ సహాయం అందడంతో ఆ కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. సమాజంలో పరస్పరం సహకారం మానవతా భావం పెంపొందించాలి అని ఆకాంక్షిస్తూ తోపుడు బండి ఫౌండేషన్ విద్యార్థులకు వికలాంగులకు వితంతువులకు కరోనా సమయంలో కూడా సేవా కార్యక్రమాలను కొనసాగించామని ఉష సాదిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉష సాదిక్, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ నెంబర్ కిషోర్ దత్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని కృష్ణ, మాజీ ఎంపీటీసీ మాదిరాజు, లక్ష్మణ్ రావు గారు, మాజీ ఎంపీటీసీ దామల రాజు, సిపిఐ పార్టీ నాయకులు దామల దయాకర్ రావు మాచర్ల నాగరాజు, డా. ఆశ సుజాత అన్నపూర్ణ, ఉమా రూప శ్రీ డింపుల్ దత్, మోసిన్, అహ్మద్ మునీర్, నజీర్ యూసఫ్ పాల్గొన్నారు.

# రఘునాథ గూడెం లో గీత కార్మికుడు మృతి





**కల్లూరు మార్చి 15 ప్రజా జ్యోతి** కల్లూరు మండల కేంద్రం రఘునాథ గూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన బండి నరసింహారావు గౌడ్ వయస్సు 43 ఆదివారం ఉదయం తాటి వనం లోకి వెళ్లి తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో నడుము మోకు చిలక తొలగిపోయి కింద ఓరి పొలం గట్టు పై పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. నరసింహారావు తాటి చెట్టు పైనుండి క్రింద పడగానే సమీపంలో ఉన్న ఇతర గీత కార్మికులు గమనించి వెంటనే అతని కల్లూరులో ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు ఈ ఘటనపై గ్రామంలో విషాదం నెలకొన్నది. సర్పంచ్ తో పాటు పలువురు రాజకీయ పార్టీ నాయకులు ప్రముఖులు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

- ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ
- ఎమ్మెల్సీ తాత మధు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మ దిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మ దిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వర రావుకు జిల్లా పార్టీ తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాక ముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచి పోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వర రావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- ముఖ్య అతిథిగా డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఖమ్మం నగరంలోని నయాబజార్ స్కూలు గ్రౌండ్స్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్ష ద్వారా ఆత్మ నియంత్రణ, సేవా భావం, సహనాన్ని పెంపొందించుకోవాలని సూచించే పుణ్యకాలమని అన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. త్రీ టౌన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణంలో ఇఫ్తార్ విందును నిర్వహించడం తమకు ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని మతాల ప్రజల ఐక్యతకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మికత, సోదరభావం నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, త్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాళం సతీష్, మహమ్మద్ ఆశ్రిఫ్, ధనాల రమణ, బాణాల లక్ష్మణ్, బొమ్మ ఉదయ్, కోడుమూరి ఉమేష్, పత్తికొండ శ్రీనివాస్, అల్లే సాయి కిరణ్, లతీఫ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసిన ఎమ్మెల్యే



**కారేపల్లి, మార్చి 15 ప్రజాజ్యోతి:** పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు మంజూరైన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంను ఆదివారం కారేపల్లి జామే మస్జిద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ హాజరైనారు. ఆయన చేతుల మీదుగా పేద ముస్లిం మహిళలకు తోఫాను అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్న ప్రజా సంక్షేమాని, అభివృద్ధి కి లోటు లేకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పీ. కృష్ణయ్య, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), ఎస్సెపి.గోపి, మసీదు అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్, ఉపాధ్యక్షులు షఫీ, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, హనీఫ్, మజీద్ పాష (షేరు), యాకుబ్ అలీ. శంషుద్దీన్, సర్దార్, షేక్ అబ్దుల్ మతీన్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.